క్లుప్తంగా

కమిటీల నియామకం



నర్సంపేట : బీజేపీ పట్టణ, వివిధ మోర్చాల కమిటీలను మంగళవారం నియమించారు. ఈ మేరకు స్థానిక పట్టణ కమిటీ అధ్యక్షుడు శీలం రాంబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కమిటీల అధ్యక్షులకు పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. పట్టణ ఉపాధ్యక్షుడిగా విజయ్‌సింగ్, యువ మోర్చా అధ్యక్షుడిగా తప్పట్ల సతీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా తౌటం నిశాంత్, గిరిజన మోర్చా అధ్యక్షుడిగా భానోత్ రాజేందర్, దళిత మోర్చా అధ్యక్షుడు కేశపాక బాబులను నియమించినట్లు తెలిపారు.

సన్మానం



పర్వతగిరి : పర్వతగిరి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బోగం ప్రవీణ్‌ను అంబేద్కర్ ఫిలో సిప్ అవార్డు రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు, దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్, గోరుగుట్టతండా మాజీ సర్పంచ్ భానోతు వెంకన్న, తదితరులు మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అక్బర్, సర్దార్, వేమునూరి సదానందం, నాల్లం అశోక్, నాల్లం యాకాంబ్రం, గుగులోతు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతు



రాయపర్తి : మండలంలోని గట్టికల్‌లోని మెయిన్ రోడ్డులో నీరు నిలిచే ప్రదేశంలో దాతల సహకారంతో మంగళవారం మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా ఎంపీఓ కూచన ప్రకాశ్ పనులను పర్యవేక్షించి విలేకరులతో మాట్లాడారు. రహదారిపై రెండ్రోజుల తర్వాత మట్టిపై నుంచి వైట్‌మిక్స్ వేయిస్తామని చెప్పారు. దాతలను అభినందించారు. కార్యక్రమంలో దాతలు చిన్నాల రఘు, చిన్నాల ప్రవీణ్, చెవ్వు వెంకన్న, నర్సింహుల లింగమూర్తి, చిన్నాల రాజు, చిన్నాల రామకృష్ణ, బానోతు చందర్, చిన్నాల కుమార్, ముక్కాల ప్రవీణ్, బనోతు రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చెన్నారావుపేట : మండలంలోని గురిజాల శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్‌కు చెందిన ఏసీ మెకానిక్ సయ్యద్ అఫ్నాన్ అహ్మద్ (21), లింగాపురం గ్రామానికి చెందిన మూటిక సందీప్ నడుపుతున్న ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరూ తీవ్ర గాయాల పాలవగా స్థానికులు ఆస్పత్రిలో చేర్చారు. అఫ్నాన్ అహ్మద్ వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందగా సందీప్ వరంగల్‌లోని గార్డియన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడి తండ్రి సయ్యద్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గూడ అరుణ్‌కుమార్ తెలిపారు.

బియ్యం అందజేత



సంగెం : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన మేకల సత్యం ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ పరిస్థితి విషమించి మృతి చెందగా బాధిత కుటుంబానికి ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ కార్యవర్గ సభ్యులతో కలిసి మంగళవారం 50 కేజీల బియ్యం అందజేశారు. తొలుత సత్యం సతీమణి స్వప్న, కుమారులు కుమారులు పవన్, నాగేంద్రలను పరామర్శించారు. సత్యం మృతి బాధాకరమని తెలిపారు. సత్యం కుమారుల విద్యా సంబంధిత అవసరాలకు తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, అమ్మగారి శ్యామ్, రావుల ఎల్లయ్య, కేశబోయిన యాదగిరి, చెక్క సాంబమూర్తి, రాజు, జీవన్, మహేందర్, సూరయ్య, నాగరాజు, నర్సయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

‘ఆరోగ్య మహిళ’తో అనారోగ్యానికి చెక్

- ప్రతీ మంగళవారం పీహెచ్‌సీలో సేవలు
- 18 నెలల్లో 2,354 మందికి వైద్యం



పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న మహిళలు (ఫైల్)

ఖానాపురం : మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలకు పీహెచ్‌సీల్లో కొనసాగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమంతో చెక్ పడుతోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నప్పటికీ సరైన అవగాహన లేక పలువురు ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల పాలై ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్న విషయం తెలిసిందే. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మండలంలో ఇప్పటివరకు 2,354 మంది మహిళలు సేవలు పొందినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

పలువురు మహిళలు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు పురుషులైన వైద్యుల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవడంలో అనేక ఇబ్బందులు పడిన పరిస్థితి గతంలో ఉండేది. ఈ సమస్య పరిష్కారానికే ఏర్పాటైందన్న చందంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్నారు. ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం ఉంటోంది. మహిళా వైద్యనిపుణుల పర్యవేక్షణలో అనారోగ్య పీడిత మహిళలకు బీపీ, షుగర్, రొమ్ము, నోటి, సర్వైకల్ క్యాన్సర్, నెలసరి, థైరాయిడ్, మూత్రకోశ, తదితర పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే వైద్యపరీక్ష అనంతరం సమస్య తీవ్రతను బట్టి అవసరమైతే జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నారు. మండలంలో మహిళలు ఆరోగ్య మహిళ సేవలు సద్వినియోగం చేసుకుంటున్న పరిస్థితి కనపడుతోంది.

ప్రతీ మంగళవారం పరీక్షలు



ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా పీహెచ్‌సీలో ప్రతీ మంగళవారం ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాము. అవసరమైతే మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నాము. మహిళలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుతున్న నాణ్యమైన, ఉచిత సేవలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

-జ్యోతి, వైద్యురాలు, ఖానాపురం

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న హెచ్‌ఎం ఝాన్సీలక్ష్మి, తదితరులు

రాయపర్తి : విద్యార్థులు చదువులు, ఆటపాటలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మండలంలోని కాట్రపల్లి ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం ఝాన్సీలక్ష్మి ఆకాంక్షించారు. ఈనెల 15న జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక నిర్వహించనున్న క్రమంలో ఆ స్కూల్‌లో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, స్కిప్పింగ్, జంపింగ్ అంశాల్లో మంగళవారం నిర్వహించిన క్రీడాపోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశలోనే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. ప్రతిభావంతులకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పుట్ట సమ్మయ్య, ఆదర్శ కమిటీ చైర్మన్ యాకాంతమ్మ, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, మోతె కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణిత పుస్తకాల పంపిణీ



చెన్నారావుపేట: పుస్తకాలతో విద్యార్థులు, టీచర్లు

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుతున్న 6, 7 తరగతుల విద్యార్థులకు ములుగు జిల్లా పత్తిపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడు సుతారి మరళీధర్ రచించిన ‘ఎన్‌రిచ్‌మెంట్ ఇన్ బేసిక్ ఆపరేషన్స్ ఆఫ్ మ్యాథమెటిక్స్’ సులభ గణిత పుస్తకాలను హెచ్‌ఎం జయ మంగళవారం పంపిణీ చేసి మాట్లాడారు. గణితం పట్ల విద్యార్థుల్లో భయాందోళన పోగొట్టేలా పుస్తకాన్ని రచించడం పట్ల మురళీధర్‌ను అభినందించారు. అనంతరం మురళీధర్ మాట్లాడారు. విద్యార్థులు గణితం పట్ల ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. గణితంలో పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం సులువని స్పష్టం చేశారు. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోని చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మొగిళి, సుందర్, మాధవి, రమాదేవి, సతీష్‌కుమార్, స్వప్న, జాహెద్, తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు..

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ, హైస్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణ, ఉప్పలయ్య, బాలకుమార్ ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్య సాధన దిశగా ప్రణాళికాయుతంగా క్రమశిక్షణతో చదువుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీదేవి, పద్మావతి, నర్సింహులు, సారంగపాణి, కవిత, సరస్వతి, రాజేందర్, కల్యాణి, జానకి, రాజు, సురేందర్, నిర్మలదేవి, తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీతోనే ‘ముదిరాజ్’లకు లబ్ధి



సమావేశంలో మాట్లాడుతున్న నర్సయ్య

పర్వతగిరి : చేప పిల్లల పంపిణీకి బదులు నగదు బదిలీ చేస్తేనే ముదిరాజ్ వృత్తిదారులకు లబ్ధి చేకూరుతుందని మత్స్య పరిశ్రమ సంఘం జిల్లా డైరెక్టర్ అల్లాడి నర్సయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ల ద్వారా అందిస్తున్న చేప పిల్లలు నాసిరకంగా, సరైన విధంగా ఉపయోగపడేలా లేని పరిస్థితులున్నాయని చెప్పారు. ఈ క్రమంలో చేప పిల్లలను అందించే బదులు నగదు బదిలీ చేస్తే నాణ్యమైన చేప పిల్లలను తెచ్చుకుని చెరువుల్లో పోసుకుంటామని తెలిపారు. తద్వారా ప్రభుత్వ లక్ష్యం మేరకు మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కొత్తూరు రామ్మోహన్, నాయకులు నీరటి వెంకన్న, కొండ వెంకన్న, రావుల రాజు, గుర్రం యాదగిరి, సుర అశోక్, అల్లాడి ఎల్లస్వామి, తావిటి వెంకన్న, పులిగుజ్జ రాజు, తదితరులు పాల్గొన్నారు.

‘దౌర్జన్యం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి’



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ శివారులోని పనికర గుట్ట సమీపంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారిపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్న నవీన్‌రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవీన్‌రెడ్డి తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని తెలిపారు. గుడిసెవాసులను అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ దౌర్జన్యం చేశాడని చెప్పారు. నవీన్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన్నారు. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి నవీన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవడంతోపాటు పేదలకు భూమిని పంచాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, నాయకులు దేవపాల, అశోక్, రజిత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతుల హర్షం

నర్సంపేట : ఇతర లోన్స్‌తో సంబంధం లేకుండా రైతులకు రుణమాఫీ డబ్బు జమ చేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంకు మేనేజర్, వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడారు. జిల్లాలోని బ్యాంకుల్లో పంట రుణం మొదటి, రెండో దఫా మాఫీ విషయంలో ఇతర లోన్స్ ఉన్న రైతులకు రుణమాఫీ డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్లగా బ్యాంక్ అధికారులు లోన్స్ ఉన్నాయని తిరస్కరించారని చెప్పారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించినట్లు తెలిపారు. కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్, వ్యవసాయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయురాలి ఔదార్యం



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సోమంచి ఉమాదేవి విద్యార్థులకు టై, బెల్టులు, స్కూల్‌కు ఎలక్ట్రిక్ బెల్ అందించి ఔదార్యం చాటుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. విద్యార్థుల ఉన్నతి దిశగా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈదుల వీరస్వామి, ఏపీసీ చైర్‌పర్సన్ బొజ్జ రాజక్క, పంచాయతీ సెక్రెటరీ రజియా, తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు ఆర్‌ఓ ప్లాంట్ బహూకరణ



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంట ప్రాంతానికి చెందిన జెడ్పీ హైస్కూల్‌కు కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తున్న పూర్వ విద్యార్థి నమిండ్ల సాధన్ విద్యార్థుల కోసం మంగళవారం ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ బహూకరించారు. అనంతరం సాధన్ మాట్లాడారు. పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఉపయోగపడేలా తాను వాటర్ ప్లాంట్ అందించినట్లు తెలిపారు. తదనంతరం సాధన్‌ను హెచ్‌ఎం జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నమిండ్ల క్లైమెంట్, ఎలగొండ ప్రవీణ్, కిరణ్, కార్తీక్, రవి, ఆరోగ్యం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

డెస్కులు అందజేత



నెక్కొండ : మండలంలోని సూరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌కు ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు కుమారస్వామి బాల్య స్నేహితుడు బాబురావు తన సొంత డబ్బుతో కొనుగోలు చేసిన 5 డ్యూయల్ డెస్కులు మంగళవారం అందజేశారు. అనంతరం బాబురావు మాట్లాడారు. కుమారస్వామి సూచన మేరకు తన కూతురు జన్మదిన సందర్భంగా డెస్కులు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహించడంలో సమాజంలోని ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్‌రావు, శ్రీనివాస్, జోగయ్య, ప్రభాకర్, జ్యోతి, సుజాత, పండరీ బాయి పాల్గొన్నారు.

లారీ బోల్తా

రాయపర్తి : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రా నుంచి తిరుపతికి ఆలుగడ్డల లోడుతో వెళ్తున్న లారీ మండలంలోని మైలారం శివారులో పశువులను తప్పించబోయిన ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌లకు తీవ్ర గాయాలు కాగా వారిని ఆస్పత్రికి తరలించారు.

వీఓఏకు రూ.20 వేల సాయం

నల్లబెల్లి : మండలంలోని కన్నారావుపేటకు చెందిన వీఓఏ జనగాం సరితకు ఆమె భర్త రాజేందర్ ఇటీవల మృతి చెందిన క్రమంలో వీఓఏల సంఘం నాయకులు మంగళవారం రూ.20 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పొలుదాసరి రమేష్, మండల అధ్యక్షుడు పొన్నం వెంకటేశ్వర్లు, సలహాదారు మనుగొండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యం కోసం..

గీసుకొండ : మండలంలోని శాయంపేట హవేలీకి చెందిన సూదమల్ల నాగరాణి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెకు వైద్యం కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, ప్రముఖ సామాజిక సేవకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి పంపించిన రూ.10 వేల నగదును నాగరాణికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీకాంత్, జూల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

యువతలో దేశభక్తి నింపడమే లక్ష్యం



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రశాంత్, నాయకులు

రాయపర్తి : యువతలో దేశభక్తి నింపడమే లక్ష్యంగా బీజేవైఎం కార్యక్రమాలు చేపడుతోందని జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ తెలిపారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులతో మంగళవారం భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత చైతన్యవంతమైతే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ క్రమంలోనే యువతకు అవగాహన కల్పించే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వర్లకొండ రవి, నాయకులు గద్దం నరేందర్, నూనె అనిల్, పెండ్యాల గణేష్, జక్కుల సందీప్, రాసాల రాకేష్, ఉడుత నాగరాజు, రాకేష్, సిద్దు పాల్గొన్నారు.

బాధిత మహిళలకు ‘సఖి’ సేవలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న శోభారాణి, తదితరులు

పర్వతగిరి : సమాజంలో సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు, బాలికలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సఖి సెంటర్ల ద్వారా సేవలు అందుతాయని కౌన్సిలర్ శోభారాణి తెలిపారు. మండలంలోని కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సఖి కేంద్రం ద్వారా అందుతున్న సేవలపై మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాజంలో మహిళలు గృహహింస వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటుండగా బాలికలు హక్కులు కోల్పోతున్న పరిస్థితులు కనపడుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలోనే బాధిత మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు ఉచితంగా కౌన్సిలింగ్, పోలీస్ సహాయం అందించడంతోపాటు తాత్కాలిక వసతి సైతం లభిస్తుందని చెప్పారు. బాధితులు హెల్ప్‌లైన్ నంబర్ 181కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. మహిళల, బాలికల కోసం అమలులో ఉన్న గృహహింస, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం సఖి సేవలు, చట్టాలపై అవగాహన కల్పించేలా ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఉదయ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో బోనాలకు ఏర్పాట్లు



పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ పద్మ ప్రసాద్

నర్సంపేట : పట్టణంలోని 10వ వార్డు పరిధిలోని పోచమ్మ ఆలయంలో శ్రావణ మాసం బోనాల పండుగ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పరిసరాలను కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మంగళవారం మునిసిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఆలయ పరిసరాల్లో డస్ట్‌తో కూడిన చిప్స్ పోయించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్న క్రమంలో బోనాలతో ఆలయానికి వచ్చే మహిళలకు ఇబ్బందులు తలెత్తే విషయమై మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సిబ్బందితో ఆలయ పరిసరాలను శుభ్రం చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎదరబోయిన రామస్వామి, వలుస సత్యం, అరపల్లి బాబు, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శ్రీరామోజు రాము, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరావు

పర్వతగిరి : ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ చెల్లింపులు, మెడికల్ బిల్లులు, పెన్షనరీ బెనిఫిట్లను ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిందని చెప్పారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ సమస్యను సత్వరమే పరిష్కరించి ఎంఈఓ, డైట్ లెక్చరర్, ఉప విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలని చెప్పారు. 2020 పీఆర్‌సీ గడువు ముగిసి ఏడాది గడచినా నూతన పీఆర్‌సీని అమలు చేయకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నూతన పీఆర్‌సీ అమలు చేయడంతోపాటు మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కుకింగ్ సీసీహెచ్ ఛార్జీలు చెల్లించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహంకాళి రామస్వామి, నాయకులు శ్రీధర్, ఎల్ల రాజు, కిషన్ పాల్గొన్నారు.

50 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి



సభ్యత్వం ఇస్తున్న గఫార్, నాయకులు

సంగెం : ఉపాధాయులకు 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ ప్రకటించి పెండింగ్‌లో ఉన్న డీఏ విడుదల చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఆ యూనియన్ స్థానిక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు 10 వేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులు ప్రకటించి జీఓ నంబర్ 11, 12లను సవరించి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని, సర్వీస్ రూల్స్‌తో జేఎల్, డీఎల్, డైట్ లెక్చరర్, ఎంఈఓ, డిప్యూటీ ఈఓ పోస్టులను అర్హులకు ఉద్యోగోన్నతి కల్పించి భర్తీ చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓల్డ్ పెన్షన్ వర్తింపజేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంగ రాజన్న, పి.రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక ఇబ్బందులు



పోస్టు కార్డులతో విద్యార్థులు, నాయకులు

నల్లబెల్లి : ప్రైవేటు జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజీల్లో చదువుకున్న విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య తెలిపారు. మండలంలోని రంగాపురం గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో చేపట్టిన పోస్టు కార్డు ఉద్యమాన్ని విద్యార్థులతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరాలు పంపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు, బన్నీ, విశాంత్, శ్రావ్య, రాంచరణ్, లక్ష్మణ్‌సింగ్ పాల్గొన్నారు.